PRGI No - TGTEL/26/A4343

# నేటివారధి

తెలుగు దిన పత్రిక

ప్రచురణ: హైదరాబాద్, ఖమ్మం, గుంటూరు

సంపుటి:01 సంచిక: 107 ఎడిటర్ : అక్కి వెంకటేశ్వర్లు శనివారం సెప్టెంబర్ 26,2026 పేజీలు : 4 వెల.రూ. 2.00

## MDR ట్యాక్సో, సెస్సో కాదు.. ప్రభుత్వానికి రూపాయి రాదు

### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**"ఇది పన్ను కాదు, సెస్ కాదు, సర్‌ఛార్జ్ కూడా కాదు. ఈ ఆదాయం ప్రభుత్వ ఖజానాకు చేరదు. మొత్తం ఎండీఆర్‌లో 40 శాతం వినియోగదారులు ఉపయోగించే బ్యాంకులకు, 30 శాతం పేమెంట్ గేట్‌వేకి, 20 శాతం యూపీఐ యాప్‌కి, మిగిలిన 10 శాతం యూపీఐ యాప్ స్పాన్సర్ బ్యాంకుకు వెళ్తుంది. ఈ రుసుములు వ్యాపారి మాత్రమే భరించాలి"**

పేజి 2లో ▶



దిల్లీ: యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ విధింపుపై విపక్షాలు చేస్తున్న విమర్శలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. ప్రతిపాదిత రుసుములు కేవలం రూ. 2వేల కన్నా అధికంగా ఉన్న యూపీఐ లావాదేవీలకే వర్తిస్తాయని గుర్తు చేశారు. అలాగని ఇది పన్నో, సెస్సో కాదని, సర్‌ఛార్జీ అంతకంటే కాదని పేర్కొన్నారు. దీంట్లో ఖజానాకు వచ్చేది ఏమీ ఉండదని స్పష్టంచేశారు. డిజిటల్ పేమెంట్స్ ఎకో సిస్టమ్‌లో యూపీఐ సేవలందిస్తున్న పేమెంట్ సర్వీసు ప్రొవైడర్లు, మర్చంట్ బ్యాంకులు, అందులోని భాగస్వామ్య పక్షాలకే ఈ మొత్తం చేరుతుందని వెల్లడించారు.



2లో

## హర్మూజ్ వద్ద యుద్ధంలోకి అమెరికా లేజర్ వెపన్స్..!

ఇరాన్‌పై దాడుల కోసం అమెరికా అత్యాధునిక క్షిపణులు, డ్రోన్లను విరివిగా వాడుతోంది. తాజాగా అగ్రరాజ్యం తన అమ్ములపొదిలోని లేజర్ వెపన్స్ శక్తిని హర్మూజ్‌లో ప్రయోగిస్తున్నట్లు అమెరికా మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. వీటితో ఇప్పటికే హర్మూజ్ వద్ద అనేక క్రూజ్ క్షిపణులు, డ్రోన్లను కూల్చినట్లు తెలిపాయి. మార్పులు చేసిన ఎక్స్‌బాక్స్ గేమ్ కన్సోల్ కంట్రోలర్లను ఈ లేజర్ ఆయుధాల ఆపరేటింగ్‌కు వాడుతున్నట్లు పేర్కొన్నాయి. ఈ ప్రాజెక్టుపై 500 మిలియన్ డాలర్లు వెచ్చించినట్లు సమాచారం.



## 'బ్రహ్మోస్'తో పాకిస్థాన్‌కు నిద్రలేని రాత్రులు: అమిత్ షా

ఉత్తర్ ప్రదేశ్‌లో తయారవుతున్న బ్రహ్మోస్ క్షిపణులతో దాయాది పాకిస్థాన్ నిద్రలేని రాత్రులు గడుపుతోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఆమేఠీలో తయారవుతున్న ఏకే-203 రైఫిళ్లు మావోయిస్టులు, ఉగ్రవాదులను బెంబేలెత్తిస్తున్నాయని వ్యాఖ్యానించారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ (సమయంలో భారత్ ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణులు శత్రు స్థావరాలను నాశనం చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

2లో

## ఆల్కహాల్ టెస్టులో విఫలం..

### ఎయిరిండియా కో-పైలట్‌పై సస్పెన్షన్ వేటు




2లో

ఆల్కహాల్ పరీక్షలో విఫలమైన ఎయిరిండియా కో-పైలట్‌పై విమానయాన సంస్థ సస్పెన్షన్ వేటు వేసింది. జ్యూరిక్-దిల్లీ విమాన ప్రయాణానికి ముందు నిర్వహించిన ఆల్కహాల్ పరీక్షలో పాజిటివ్ రావడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. కో-పైలట్ మద్యం సేవించినట్లు అనుమానించిన అధికారులు అతడికి ప్రాథమిక పరీక్షలు నిర్వహించారని, అందులో విఫలం కావడంతో టేకాఫ్‌కు ముందే అతడిని తప్పించామని వెల్లడించింది.




## నిమజ్జనోత్సవాల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలి: మంత్రి పొన్నం

హైదరాబాద్: గణేశ్ నిమజ్జనోత్సవాల ప్రక్రియను ఉత్సవ నిర్వాహకులు వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. వర్షం కురిసే అవకాశమున్నందున నిర్వాహకులు ఈ దిశగా ఆలోచించాలని కోరారు. ఈ రోజు రాత్రి వరకు నిమజ్జనోత్సవాన్ని పూర్తి చేయాలనే భావిస్తున్నట్టు ఆయన తెలిపారు.

# పెట్టుబడులే లక్ష్యంగా మంత్రి లోకేశ్ అహ్మదాబాద్ పర్యటన

### మాజీ మంత్రి అంబటి రాంబాబుకు మరోసారి ఈడీ నోటీసులు

క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్‌ను గమ్యస్థానంగా ఎంపిక చేసుకోవాలని టోరెంట్ గ్రూప్‌ను మంత్రి నారా లోకేశ్ ఆహ్వానించారు. అహ్మదాబాద్‌లో టోరెంట్ గ్రూప్ ఛైర్మన్ సమీర్ మెహతా, డైరెక్టర్లు షాన్ మెహతా, జిగీష్ మెహతాలతో ఆయన భేటీ అయ్యారు.



వివరాలు 2లో

రాష్ట్రంలోని ఫార్మా క్లస్టర్లలో ఏపీఐలు, అధునాతన ఇంటర్మీడియట్ల తయారీ సామర్థ్యాల విస్తరణకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని కోరారు. పారిశ్రామిక, వాణిజ్య అవసరాల కోసం సౌర, పవన, హైబ్రిడ్ పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులతో పాటు పంప్డ్ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను ఏపీలో చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. 2030 నాటికి 10 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించడం తమ లక్ష్యమని.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను పరిశీలిస్తామని సమీర్ మెహతా తెలిపారు.

## గంగమ్మ ఒడికి గౌరీ తనయుడు.. భక్తజనసందోహం నడుమ నిమజ్జనం

తెనాలి: రాజకీయ లబ్ధి కోసం సమాజంలో అలజడి సృష్టించేలా వైకాపా వ్యవహరిస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. గుంటూరు జిల్లా తెనాలి జనసేన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాజకీయంగా ఎదుర్కోవాల్సిన అంశాలను పక్కనపెట్టి అరాచక శక్తులను రంగంలోకి దించి ప్రజలకు భయపెట్టేలా నిరసనలు చేయటం సరికాదన్నారు.



## ప్రవాసాంధ్రుల సమస్యలపై చంద్రబాబుతో చర్చించా: గ్లోబల్ ఎన్ఆర్ఐ తెదేపా చీఫ్ గురు రాజా

**గ్లోబల్ ఎన్ఆర్ఐ తెదేపా చీఫ్‌గా ఈనెల 9న బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పి.గురు రాజా.. శుక్రవారం సీఎం చంద్రబాబుని మర్యాదపూర్వకంగా కలిశారు.**

**ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రులు (ఎన్ఆర్ఐలు) ప్రస్తుతం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, వారి సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిలో ఎన్ఆర్ఐల భాగస్వామ్యం తదితర అంశాలపై చంద్రబాబుతో చర్చించినట్టు తెలిపారు.**



ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్ఆర్ఐలతో ముఖ్యమంత్రి నేరుగా మాట్లాడేందుకు కనీసం ప్రతి మూడు నెలలకు ఒకసారి జూమ్ సమావేశం నిర్వహించాలని రాజా విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తికి చంద్రబాబు సానుకూలంగా స్పందించి, సమావేశానికి సంబంధించిన షెడ్యూల్‌ను సిద్ధం చేయాలని సూచించారు. ఇదే జోష్‌తో ముందుకు సాగాలని, పూర్తి సహకారం అందిస్తామని సీఎం చెప్పినట్టు రాజా తెలిపారు. తనపై నమ్మకం ఉంచి గ్లోబల్ ఎన్ఆర్ఐ టీడీపీ చీఫ్‌గా బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రికి రాజా మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

## మూడు రాజధానులను సవాల్ చేస్తూ వేసిన వ్యాజ్యాలు నిరర్థకం: హైకోర్టు




**అమరావతిని ఏపీ రాజధానిగా ప్రకటిస్తూ పార్లమెంట్ చట్టం తీసుకొచ్చిన నేపథ్యంలో.. 3 రాజధానుల చట్టాన్ని సవాల్ చేస్తూ వేసిన వ్యాజ్యాలు నిరర్థకమవుతాయని హైకోర్టు స్పష్టం చేసింది. అమరావతికి సంబంధించి దాఖలైన వ్యాజ్యాలపై ఇవాళ హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది.**

# సంపాదకీయం

## రాహులే మోదీ విజయ రహస్యం!

పావు శతాబ్ది క్రితం నాటి మాట. 2001 అక్టోబర్ 1న న్యూఢిల్లీలో ఉన్న నరేంద్రమోదీ ఫోన్ మోగింది. 'ఎక్కడున్నారు?' అని అడిగిన ప్రశ్న విని మోదీ చకితులయ్యారు. ఎందుకంటే ఆ స్వరం ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయిది. 'శ్మశానంలో ఉన్నాను' అని మోదీ జవాబిచ్చారు. వాజపేయి దిగ్భ్రాంతి చెందారు. 'అక్కడేం చేస్తున్నారు?' అని అడిగారు. 'నిన్న విమాన ప్రమాదంలో మరణించిన కాంగ్రెస్ నేత మాధవరావు సింధియాతో పాటు నా మిత్రుడు, ఫొటో జర్నలిస్టు గోపాల్ భిస్త్ కూడా మరణించాడు. అతడి అంత్యక్రియలకు వచ్చాను' అని మోదీ చెప్పారు. 'సరే, సాయంత్రం రండి..' అని వాజపేయి ఫోన్ పెట్టేశారు. సాయంత్రం తనను కలిసిన మోదీని చూడగానే వాజపేయి నవ్వుతూ 'ఢిల్లీలో పంజాబీ తిండి బాగా ఒంటబట్టినట్లుంది. మీకిక్కడ ఏమీ పనిలేదు. గుజరాత్‌కు వెళ్లి అక్కడ పనిచేసుకోండి' అని చెప్పారు. వాజపేయి ఏమంటున్నారో మోదీకి మొదట అర్థం కాలేదు. అప్పటికే ఆయన ఆరేళ్లుగా ఢిల్లీలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా వివిధ రాష్ట్రాల బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 'గుజరాత్‌లో ఏమి చేయాల్సి ఉంటుంది సార్' అని వాజపేయిని మోదీ అడిగారు. 'ఏం చేస్తారు? ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టాలి' అని అటల్జీ అన్నారు. మోదీ ఉబ్బితబ్బిబ్బయ్యారు. తనకు అంత పెద్ద బాధ్యత అప్పగిస్తారని ఆయన ఊహించలేదు. 'నేను ఇంతవరకూ అసెంబ్లీ ముఖమే చూడలేదు. ముఖ్యమంత్రి కార్యాలయంలోకి అడుగు పెట్టలేదు. ఆరేళ్లుగా అక్కడేం జరుగుతున్నదో నాకు తెలియదు' అని మోదీ అన్నారు. 'నేను కూడా మొదటిసారి ఢిల్లీ వచ్చినప్పుడు నాకిక్కడ ఎవరూ తెలియదు' అని వాజపేయి చమత్కరించారు.

మోదీ వెన్వెంటనే తనకు మార్గదర్శకుడైన లాల్‌కృష్ణ ఆడ్వాణీ ఇంటికి వెళ్లారు. 'అటల్జీ అంతా చెప్పారు కదా?' అని ఆయన అనేసరికి మోదీ ఆశ్చర్యపోయారు. తనను గుజరాత్ పంపాలన్న ఆలోచన వాజపేయి ఒక్కరిదే కాదని ఆయనకు అర్థమైంది. అప్పటి ఆరెస్సెస్, సర్ సంఘ్ చాలక్ సుదర్శన్, సంస్థాగత ప్రధాన కార్యదర్శి మదన్‌దాస్ దేవి, సీనియర్ నేత దత్తోపంత్ ఠేంగ్డీలతో చర్చించిన తర్వాతే తాను, వాజపేయి కలిసి నిర్ణయం తీసుకున్నామని మోదీకి ఆడ్వాణీ చెప్పారు. ఆ తరువాత అశోకా రోడ్‌లోని బీజేపీ కార్యాలయానికి మోదీ వెళ్లారు. అక్కడ విలేఖర్లతో మాట్లాడుతూ 'నేను మళ్లీ గుజరాత్‌లో అడుగుపెడుతున్నాను' అని మందహాసంతో చెప్పారు. పత్రికా గోష్ఠిని ముగిస్తూ ప్రతి ఒక్కరితో కరచాలనం చేశారు. అప్పట్లో ఆయనకు విలేఖర్లతో మంచి సంబంధాలు ఉండేవి. విలేఖర్ల సమావేశంలో మాట్లాడేందుకు ఇతర నేతలతో పోటీపడేవారు. ఆ తర్వాత అంత హాయిగా ఆయన మాట్లాడడాన్ని నేనెప్పుడూ చూడలేదు.

మోదీని ముఖ్యమంత్రిగా గుజరాత్ పంపాలని బీజేపీ అగ్రనేతలు నిర్ణయం తీసుకోవడానికి ముఖ్య కారణాలున్నాయి. గుజరాత్‌లో పార్టీ అగ్రనేతలు కేశుభాయి పటేల్, శంకర్‌సింగ్ వాఘేలాల మధ్య అంతర్గత చిచ్చు నేపథ్యంలో మోదీ 1995లో ఢిల్లీ రావాల్సి వచ్చింది. 1998 ఫిబ్రవరిలో జరిగిన శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో గుజరాత్‌లో పార్టీని గెలిపించేందుకు ఆయన విశేష కృషి చేశారు. మోదీ ప్రాధాన్యాన్ని గుర్తించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు కుశాభావు ఠాక్రే ఆయనను గోవిందాచార్య, వెంకయ్యనాయుడు, సుమిత్రా మహాజన్‌లతో పాటు పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. 2000లో బంగారు లక్ష్మణ్ అధ్యక్షుడైన తర్వాత కూడా మోదీని తన టీమ్‌లో కొనసాగించారు. ఈ మధ్య కాలంలో గుజరాత్‌లో పార్టీ పరిస్థితి బాగా బలహీనపడింది. పటిష్ఠ పాలనందించడంలో కేశుభాయి పటేల్ వైఫల్యం, తీవ్ర కరువు తాండవించడం, భుజ్‌లో భయానక భూకంపం సంభవించినప్పుడు ప్రభుత్వం సరైన సహాయక చర్యలు చేపట్టలేకపోవడంతో బీజేపీ ప్రతిష్ఠ తీవ్రంగా దిగజారింది. స్థానిక ఎన్నికల్లో పార్టీ ఘోరంగా దెబ్బతింది. మొత్తం 25 జిల్లా పంచాయతీల్లో 23 పంచాయతీలను బీజేపీ కోల్పోయింది. పట్టణ ప్రాంతాల్లో కూడా బీజేపీ పట్టు కోల్పోసాగింది. 2001 సెప్టెంబర్‌లో ఆడ్వాణీ ప్రాతినిధ్యం వహిస్తున్న లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని సబర్మతితో సహా రెండు స్థానాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో పార్టీ ఘోరంగా ఓడిపోయింది. గుజరాత్‌లో నాయకత్వ మార్పు జరగాల్సిందేనని పార్టీ పరిశీలకులు మదన్ లాల్ ఖురానా, కుశాభావు ఠాక్రే నివేదిక సమర్పించారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే వాజపేయి, ఆడ్వాణీల నిర్ణయం మేరకు 2001 అక్టోబర్ 7న మోదీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. నరేంద్రమోదీ సుదీర్ఘకాలం ముఖ్యమంత్రి పదవిలో కొనసాగడమే కాకుండా ప్రధానమంత్రి అవుతారని, అధికారంలో పాతికేళ్ల ప్రస్థానం పూర్తి చేస్తారని వాజపేయి, ఆడ్వాణీలు ఆ రోజు బహుశా ఊహించి ఉండకపోవచ్చు. ఒక పదవిని సాధించడమే కాక, ఆ పదవిలో స్థిరపడి తిరుగులేని నాయకుడుగా ఎదగగలగడం వెనుక మోదీ విజయ రహస్యం ఏమిటి?మోదీ ముఖ్యమంత్రి అయిన వెంటనే తొలుత చేసిన పని పార్టీలో అంతర్గత కుమ్ములాటలను ఉక్కుపిడికిలితో అణచివేయడం తనకు వ్యతిరేకంగా ఉన్న సంజయ్ జోషిని గుజరాత్ నుంచే కాక పార్టీ నుంచి కూడా బయటకు పంపించడంలో మోదీ కృతకృత్యులు కాగలిగారు. సామ, దాన, భేద దండోపాయాలతో తనకు ఎదురు లేకుండా చేసుకుంటేనే మనుగడ సాధించగలమని ఆయన గ్రహించడమే అందుకు కారణం. చిన్నప్పుడు శాఖలో ఒక వ్యక్తి ఆదేశాలివ్వడం, అందరూ వాటిని క్రమశిక్షణతో పాటించడం మోదీ మనసుపై ప్రగాఢ ప్రభావం చూపింది. సంఘ్ పరివార్ వ్యవహారశైలే ఆయన డీఎన్ఏగా మారింది. నాయకుడన్న వ్యక్తి ఏది చెబితే అదే జరగాలని, రెండో అభిప్రాయానికి ఆస్కారం లేదని ఆయన పూర్తిగా విశ్వసించారు. తన చుట్టూ ఉన్నవారు తననే గమనించేలా, తన మాటే వినేలా చేయడం ఆయన తత్వంలో జీర్ణించుకుపోయిందని ఆయనపై రచనలు చేసిన అనేకమంది రచయితలు అభిప్రాయపడ్డారు. నరేంద్రమోదీ తన ప్రత్యర్థులను ఎప్పుడూ సహించరని, గుజరాత్‌లో ఆయన మంత్రివర్గంలో హోంశాఖ సహాయమంత్రిగా ఉన్న గోవర్ధన్ జడాఫియా వ్యాఖ్యానించారు. జడాఫియా మాత్రమే కాదు, మోదీకి గురువుగా ప్రసిద్ధుడైన కేశుభాయి పటేల్ కూడా తన శిష్యునికి వ్యతిరేకంగా వేర్వేరు పార్టీలు స్థాపించి తెరమరుగయ్యారు.

గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో తాను అనుసరించిన వైఖరినే ప్రధానమంత్రి అయ్యాక కూడా మోదీ అనుసరించారు. గుజరాత్ అల్లర్ల సమయంలో తనకు అండగా నిలిచి తన పదవి పోకుండా కాపాడి, మొత్తం పార్టీ మద్దతునిచ్చేలా చేసిన లాల్‌కృష్ణ ఆడ్వాణీ, తనను ఏకతా యాత్రలో వెంట తీసుకువెళ్లిన మురళీ మనోహర్ జోషిని ఆయన మార్గదర్శక మండలికి పంపించారు. అయితేనేం, మోదీ ప్రధాని అయినప్పటి నుంచీ గత పన్నెండు సంవత్సరాలుగా బీజేపీలో ఎలాంటి లుకలుకలు లేవు. మంత్రులు గానీ, పార్టీ సభ్యులు గానీ నాయకత్వానికి వ్యతిరేకంగా కిక్కురుమన్న సందర్భాలు లేవు. ఎవరిని కేంద్రమంత్రిగా నియమించినా ముఖ్యమంత్రిగా నియమించినా, చివరకు పార్టీ జాతీయ అధ్యక్షుడుగా ఎవరిని నియమించినా అడిగేవారు లేరు. ఒక పరిపాలకుడిగా బ్యూరోక్రాట్లతో చర్చించినట్లు మోదీ కనపడినా రాజకీయ కీకారణ్యంలో ఆయనే రారాజు. మోదీ చెప్పిందే వేదం. పార్టీ నేతలే కాదు, ఎన్డీఏలో ఒకప్పుడు మోదీని వ్యతిరేకించిన నేతలందరూ ఇవాళ ఆయన పుట్టిన రోజు వేడుకలు జరుపుతున్నారు. ఈ సందర్భంగా పోటీపడి మోదీని పొగడడం, దీపాలు వెలిగించడం చేస్తున్నారంటే రాజకీయాలపై ఆయన పట్టు బిగించిన తీరును అభినందించాల్సిందే. బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని సైతం ఉపేక్షించిన నేతలు మోదీ జన్మదినాన్ని జరుపుకుంటున్నారంటే అది ఆయన నాయకత్వ విశిష్టత అని చెప్పక తప్పదు. ఇదివరకు నియంతృత్వ పాలకుల ఆధిపత్యానికి, నిఘాకు సంకేతంగా 'బిగ్ బ్రదర్ ఈజ్ వాచింగ్' అని హెచ్చరించేవారు. ఇప్పుడదే వ్యాఖ్య మోదీ విషయంలో వర్తిస్తుందని బీజేపీ, ఎన్డీఏ నాయకులందరికీ తెలుసు. ఎవరు దీపాలు వెలిగిస్తున్నారో, ఎవరు చప్పట్లు కొడుతున్నారో, ఎవరు తనను ఆకాశానికెత్తుతున్నారో మోదీకి తెలియకుండా ఉంటుందా? ఏమైతేనేం అధికారంలో పాతికేళ్లు పూర్తిచేసుకున్న పలువురు ప్రపంచ నేతల సరసన మోదీ కూడా చేరారు.

తననే అందరూ గమనించేలా, తన గురించే అందరూ మాట్లాడేలా చేసుకోవడం. తనను విమర్శించినా, దూషించినా, తనను అవహేళన చేసినా తానే చర్చలో ప్రధాన కేంద్రం అయ్యేలా చూసుకోవడం మోదీ స్వభావం. ఇది ఆయన విజయ రహస్యంలో మరో కీలకాంశం. గుజరాత్ రోజుల నుంచీ ఆయన ఇదే శైలిని అవలంబిస్తున్నారు. వేషాలు మార్చినా, నాటకీయంగా వ్యవహరించినా, నవ్వినా, విదేశీ నేతలను హత్తుకున్నా అందరి దృష్టీ తనపై పడేలా ఉద్దేశపూర్వకంగా చేయడమే మోదీ లక్ష్యం. దానివల్ల తన అభిమానులు, భక్తుల సంఖ్య ఏ మాత్రం తగ్గదని, పైగా తననెవరైనా విమర్శిస్తే వారు రెట్టింపు ఆగ్రహంతో దాడి చేస్తారని మోదీకి తెలుసు. తాను ఏమి చేసినా మైమరిచిపోయే, అంకితభావం గల భక్తులను పెద్ద సంఖ్యలో తయారు చేసుకోగలగడం మోదీ విజయానికి మరోకారణం. నెహ్రూ నుంచి వాజపేయి వరకూ ఏ నాయకుడికీ ఇలాంటి భక్తగణం లేనేలేదు. తన ఓటు బ్యాంకులో ప్రధానమైన హిందూత్వ వర్గాలను కోల్పోకుండా చూసుకున్నంతవరకూ తనకు నష్టం జరగదని మోదీ భావిస్తుండవచ్చు. జనసంఘ్,

## ఆల్కహాల్ టెస్టులో విఫలం..

### ఎయిరిండియా కో-పైలట్‌పై సస్పెన్షన్ వేటు

మొదటిపేజీ తరువాయి

ఆల్కహాల్ పరీక్షలో విఫలమైన ఎయిరిండియా కో-పైలట్‌పై విమానయాన సంస్థ సస్పెన్షన్ వేటు వేసింది. జ్యూరిక్-దిల్లీ విమాన ప్రయాణానికి ముందు నిర్వహించిన ఆల్కహాల్ పరీక్షలో పాజిటివ్ రావడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. కో-పైలట్ మద్యం సేవించినట్లు అనుమానించిన అధికారులు అతడికి ప్రాథమిక పరీక్షలు నిర్వహించారని, అందులో విఫలం కావడంతో టేకాఫ్‌కు ముందే అతడిని తప్పించామని వెల్లడించింది. మరుసటి రోజు సాధారణ ప్రయాణికుడిగా భారత్‌కు పంపించామని.. తుది నివేదిక వచ్చేవరకు అతడు సస్పెన్షన్‌లోనే ఉంటారని ఎయిరిండియా వెల్లడించింది.

సెప్టెంబర్ 6న స్విట్జర్లాండ్‌లోని జ్యూరిక్ ఎయిర్‌పోర్టు నుంచి దిల్లీకి బయలుదేరేందుకు ఏఐ 151 విమానం సిద్ధం కాగా.. పైలట్ మద్యం సేవించినట్లు క్షేత్రస్థాయి సిబ్బంది అనుమానించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయడంతో ఆల్కహాల్ టెస్టు నిర్వహించారు. ప్రాథమిక పరీక్షల్లో విఫలం కావడంతో రెండోసారి పరీక్షించారు. మత్తు పరీక్షలోనూ పరిమితికి మించి ఉండటంతో విమాన ప్రయాణాన్ని మరుసటి రోజుకు వాయిదా వేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి తుది నివేదిక ఇంకా రాలేదని ఎయిరిండియా వెల్లడించింది. భద్రతా ఉల్లంఘనలను ఉపేక్షించమని, కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఇటీవల థాయ్‌లాండ్ నుంచి దిల్లీ వచ్చే విమానం తీవ్ర కుదుపులకు లోనైన ఘటనలో పైలట్ డ్రగ్స్ తీసుకున్నట్లు తేలిన విషయం తెలిసిందే.

## పెట్టుబడులే లక్ష్యంగా మంత్రి లోకేశ్ అహ్మదాబాద్ పర్యటన

మొదటిపేజీ తరువాయి

అహ్మదాబాద్: గుజరాత్‌లోని అహ్మదాబాద్ పర్యటనకు వెళ్లిన ఏపీ మంత్రి నారా లోకేశ్ పలువురు పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు. టోరెంట్ గ్రూప్ ఛైర్మన్ సమీర్ మెహతా , గోకుల్ ఆగ్రో రిసోర్సెస్ ఛైర్మన్ కనుభాయ్ ఠక్కర్ వెల్‌స్పన్ గ్రూప్ సీఈవో నితిన్ జైన్‌తో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని వారిని కోరారు.క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్‌ను గమ్యస్థానంగా ఎంపిక చేసుకోవాలని టోరెంట్ గ్రూప్‌ను మంత్రి నారా లోకేశ్ ఆహ్వానించారు. అహ్మదాబాద్‌లో టోరెంట్ గ్రూప్ ఛైర్మన్ సమీర్ మెహతా, డైరెక్టర్లు షాన్ మెహతా, జిగీష్ మెహతాలతో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్రంలోని ఫార్మా క్లస్టర్లలో ఏపీఐలు, అధునాతన ఇంటర్మీడియట్ల తయారీ సామర్థ్యాల విస్తరణకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని కోరారు. పారిశ్రామిక, వాణిజ్య అవసరాల కోసం సౌర, పవన, హైబ్రిడ్ పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులతో పాటు పంప్డ్ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను ఏపీలో చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. 2030 నాటికి 10 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించడం తమ లక్ష్యమని.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను పరిశీలిస్తామని సమీర్ మెహతా తెలిపారు.

## మాజీ మంత్రి అంబటి రాంబాబుకు మరోసారి ఈడీ నోటీసులు

మొదటిపేజీ తరువాయి

అనంతరం వెల్‌స్పన్ వరల్డ్ (ఇండియా) గ్రూప్ సీఈవో నితిన్ జైన్‌తో మంత్రి సమావేశమయ్యారు. విశాఖపట్నంలో వెల్‌స్పన్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేయాల్సిందిగా ఆహ్వానించారు. కాకినాడలో టెక్స్‌టైల్స్, లాజిస్టిక్స్, డీఐ పైపుల తయారీ, పైపు కోటింగ్ యూనిట్, గ్రీన్ అమోనియా తయారీ యూనిట్‌లను ఏర్పాటు చేసేందుకు వీలుగా వెల్‌స్పన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. గతేడాది దావోస్ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగిన చర్చల్లో చేసిన ప్రతిపాదనల పురోగతిని ఈ సందర్భంగా సమీక్షించారు. ఈ సందర్భంగా నితిన్ జైన్ మాట్లాడుతూ.. ప్రస్తుతం తమ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు, కడపలో 100 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్‌ను నిర్వహిస్తోందన్నారు. కాకినాడ-శ్రీకాకుళం గ్యాస్ పైప్‌లైన్ (ఘ్రా+ణజ), రిలయన్స్ కేజీ-డీ6 కోసం పైపుల సరఫరా చేస్తోందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని చెప్పారు.ఆ తర్వాత గోకుల్ ఆగ్రో రిసోర్సెస్ ఛైర్మన్ కనుభాయ్ ఠక్కర్‌తో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. నెల్లూరులో పామాయిల్, సోయాబీన్ రిఫైనరీలను ఏర్పాటు చేయాలని కోరారు.

## నిమజ్జనోత్సవాల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలి: మంత్రి పొన్నం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: గణేశ్ నిమజ్జనోత్సవాల ప్రక్రియను ఉత్సవ నిర్వాహకులు వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. వర్షం కురిసే అవకాశమున్నందున నిర్వాహకులు ఈ దిశగా ఆలోచించాలని కోరారు. ఈ రోజు రాత్రి వరకు నిమజ్జనోత్సవాన్ని పూర్తి చేయాలనే భావిస్తున్నట్టు ఆయన తెలిపారు. గణేశ్ నిమజ్జనోత్సవాల ప్రక్రియను మంత్రి పొన్నం ప్రభాకర్ డీజీపీ సీవీ ఆనంద్, సీపీ సజ్జనర్, కలెక్టర్ ప్రియాంక అల, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్‌తో కలిసి విహంగ వీక్షణం చేశారు. హుస్సేన్ సాగర్ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. డప్పు చప్పుళ్లు, భక్తుల ఆటపాటలు, నృత్యాలతో సందడి వాతావరణం నెలకొంది.

## MDR ట్యాక్సో, సెస్సో కాదు.. ప్రభుత్వానికి రూపాయి రాదు: నిర్మలా సీతారామన్

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ విధింపుపై విపక్షాలు చేస్తున్న విమర్శలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. ప్రతిపాదిత రుసుములు కేవలం రూ.2వేల కన్నా అధికంగా ఉన్న యూపీఐ లావాదేవీలకే వర్తిస్తాయని గుర్తు చేశారు. అలాగని ఇది పన్నో, సెస్సో కాదని, సర్‌ఛార్జీ అంతకంటే కాదని పేర్కొన్నారు. దీంట్లో ఖజానాకు వచ్చేది ఏమీ ఉండదని స్పష్టంచేశారు. డిజిటల్ పేమెంట్స్ ఎకో సిస్టమ్‌లో యూపీఐ సేవలందిస్తున్న పేమెంట్ సర్వీసు ప్రొవైడర్లు, మర్చంట్ బ్యాంకులు, అందులోని భాగస్వామ్య పక్షాలకే ఈ మొత్తం చేరుతుందని వెల్లడించారు."ఇది పన్ను కాదు, సెస్ కాదు, సర్‌ఛార్జ్ కూడా కాదు. ఈ ఆదాయం ప్రభుత్వ ఖజానాకు చేరదు. మొత్తం ఎండీఆర్‌లో 40 శాతం వినియోగదారులు ఉపయోగించే బ్యాంకులకు, 30 శాతం పేమెంట్ గేట్‌వేకి, 20 శాతం యూపీఐ యాప్‌కి, మిగిలిన 10 శాతం యూపీఐ యాప్ స్పాన్సర్ బ్యాంకుకు వెళ్తుంది. ఈ రుసుములు వ్యాపారి మాత్రమే భరించాలి" అని నిర్మలా సీతారామన్ తెలిపారు. డిజిటల్ చెల్లింపుల సాంకేతిక మౌలిక సదుపాయాలను నిర్వహించడానికి, మెరుగుదలకు, ఆవిష్కరణలకు మద్దతు ఇవ్వడానికి ఈ ఛార్జీని చెల్లింపుల వ్యవస్థలోని భాగస్వామి వర్గాలే పంచుకుంటాయని స్పష్టంచేశారు. ఇందులో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదన్నారు.

ఎమ్‌డీఆర్ భారం.. వినియోగదార్లపై తక్కువే క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా జరిగే లావాదేవీలపై ఇప్పటికే వ్యాపారులు ఎండీఆర్ చెల్లిస్తున్నారని నిర్మలా సీతారామన్ గుర్తుచేశారు. యూపీఐలో లావాదేవీలపై ఎండీఆర్‌ను వినియోగదారులపై పడే ఛార్జీగా చూడకూడదన్నారు.

## హర్మూజ్ వద్ద యుద్ధంలోకి అమెరికా లేజర్ వెపన్స్..!

మొదటిపేజీ తరువాయి

ఇరాన్‌పై దాడుల కోసం అమెరికా అత్యాధునిక క్షిపణులు, డ్రోన్లను విరివిగా వాడుతోంది. తాజాగా అగ్రరాజ్యం తన అమ్ముల పొదిలోని లేజర్ వెపన్స్ శక్తిని హర్మూజ్‌లో ప్రయోగిస్తున్నట్లు అమెరికా మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. వీటితో ఇప్పటికే హర్మూజ్ వద్ద అనేక క్రూజ్ క్షిపణులు, డ్రోన్లను కూల్చినట్లు తెలిపాయి. మార్పులు చేసిన ఎక్స్‌బాక్స్ గేమ్ కన్సోల్ కంట్రోలర్లను ఈ లేజర్ ఆయుధాల ఆపరేటింగ్‌కు వాడుతున్నట్లు పేర్కొన్నాయి. ఈ ప్రాజెక్టుపై 500 మిలియన్ డాలర్లు వెచ్చించినట్లు సమాచారం.క్షిపణుల వంటి ఖరీదైన ఆయుధాలను ఉపయోగించడం కంటే ఈ లేజర్ ఆయుధాల ద్వారా.. హర్మూజ్‌పై డ్రోన్‌లను, క్రూజ్ క్షిపణులను సమర్థంగా ధ్వంసం చేస్తున్నట్లు అమెరికా సైనిక వర్గాలు వెల్లడించాయి. వీటిద్వారా డ్రోన్‌లను ట్రాక్ చేసి.. పేల్చివేస్తున్నట్లు తెలిపాయి.ఎలా పని చేస్తాయి..? ఈ లేజర్ ఆయుధాల సాంకేతికను అమెరికా సుమారు 50 ఏళ్లుగా అభివృద్ధి చేస్తోంది. సంప్రదాయ యాంటీ-డ్రోన్, యాంటీ-మిసైల్ వ్యవస్థల్లా.. లేజర్ ఆయుధాలకు భౌతిక ఇంటర్‌సెప్టర్ అవసరం లేదు. ఈ ఆయుధాలు జనరేటర్లు లేదా బ్యాటరీ ప్యాక్‌ల నుంచి శక్తిని గ్రహించి.. దానిని ఫోటాన్లుగా మారుస్తాయి. అనంతరం వాటి కాంతి కణాలు లక్ష్యం ఉపరితలంపై పడి అది కాలిపోయేంత వేడిని పుట్టిస్తాయి. అమెరికాతో యుద్ధాన్ని కోరుకోవట్లేదు: ఇరాన్ అధ్యక్షుడు ఇతర ఆయుధాలతో పోలిస్తే.. వీటి ధర కూడా చాలా తక్కువగా ఉంటుంది. ఇప్పటి వరకు వీటిని యుద్ధ నౌకలపై మాత్రమే ప్రయోగించారని.. మానవ లక్ష్యాలపై ఉపయోగించలేదని నిపుణులు పేర్కొన్నారు.

## 'బ్రహ్మోస్'తో పాకిస్థాన్‌కు నిద్రలేని రాత్రులు: అమిత్ షా

మొదటిపేజీ తరువాయి

నోయిడా: ఉత్తర్ ప్రదేశ్‌లో తయారవుతున్న బ్రహ్మోస్ క్షిపణులతో దాయాది పాకిస్థాన్ నిద్రలేని రాత్రులు గడుపుతోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఆమేఠీలో తయారవుతున్న ఏకే-203 రైఫిళ్లు మావోయిస్టులు, ఉగ్రవాదులను బెంబేలెత్తిస్తున్నాయని వ్యాఖ్యానించారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ (సమయంలో భారత్ ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణులు శత్రు స్థావరాలను నాశనం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. నోయిడాలో నిర్వహించిన ఉత్తర్‌ప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. 2017 తర్వాత భాజపా హయాంలో ఉత్తర్‌ప్రదేశ్ అద్భుత ప్రగతి సాధిస్తోందన్నారు.

ప్రధాని మోదీ సారథ్యంలో భారత్ గణనీయమై ఆర్థిక వృద్ధి సాధిస్తోందన్న అమిత్ షా.. ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ, ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేనప్పటికీ స్థిరమైన వృద్ధిరేటు సాధిస్తున్నామన్నారు. భారత ఆర్థిక వ్యవస్థను ఉన్నత స్థితికి చేర్చే లక్ష్యంగాలో భాగంగానే.. మారిషస్, యూఏఈ, ఆస్ట్రియా, యూకే, ఒమన్, న్యూజిలాండ్, యూరోపియన్ యూనియన్ తదితర దేశాలతో భారత్ వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు చెప్పారు. ఉత్తర్ ప్రదేశ్‌లో అమలు చేస్తున్న 'వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్' విధానాన్ని అమిత్ షా అభినందించారు. గతంలో ఇక్కడి ప్రజలు ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లేవారని..

## 12వ వార్డు కాలనీవాసుల సమస్య పరిష్కారం



**నేటి వారధి ప్రతినిధి సెప్టెంబర్ 25**
పరిగి మున్సిపల్ 12వ వార్డు వెంకటేశ్వర కాలనీలో 11 కె.వి పాత లైన్ కు సంబంధించిన ఇనుప స్తంభం రోడ్డు మధ్యలో ఒరిగి ఉండడంతో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు 12వ వార్డ్ ఇంచార్జ్,పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఈ విషయాన్ని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి కి తెలియజేసిన వెంటనే స్పందించి పరిగి ఏఈ కి సమస్యను తెలపడంతో వెంటనే పరిష్కరించడం జరిగింది.ఎన్నో సంవత్సరాలుగా ఉన్న సమస్యను పరిష్కరించిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి కి, ఏడి కి, ఏఈ హరికృష్ణ కి, మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్ కి, మున్సిపల్ వైస్ చైర్మన్ హనుమంతు కమల్ కి,పరిగి పట్టణ అధ్యక్షులు గుండేపల్లి రామకృష్ణారెడ్డి కి,రాకంచెర్ల పెంటన్న కి,కాంగ్రెస్ పార్టీ పరిగి జనరల్ సెక్రెటరీ గనేమోని శ్రీనివాస్ కి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**నేటి వారధి ప్రతినిధి సెప్టెంబర్ 25**
పరిగి పట్టణంలోని ప్రేమనగర్ కాలనీలో వినాయక విగ్రహం వద్ద పూజా కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ జాక్ రవికుమార్ ఏర్పాటుచేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి.కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్,పరిగి మండల అధ్యక్షులు ఆర్. ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి,కౌన్సిలర్లు శివన్నోళ్ల భాస్కర్,మీదిగడ్డ శ్రీనివాస్, శశాంక్ రెడ్డి,నరేష్ యాదవ్, ఆనెం.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**నేటి వారధి ప్రతినిధి సెప్టెంబర్ 25**
గణేష్ నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని బౌద్ధనగర్ డివిజన్‌లోని మారుతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మారుతి యూత్ అసోసియేషన్ ఆర్గనైజర్ కర్నాటి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ వార్డు మెంబర్ మంద జగన్, అడిక్మెట్ కాంటెస్ట్ కార్పొరేటర్ అనూష పెరమాండ్ల హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చింతికింది మల్లేష్, ఒగ్గు శ్రీధర్, తిరుమల రవి, తిరుమల సంతోష్, దిండిగల్ శ్రీకాంత్, తౌటం సతీష్, చింతకింది సాయి కిరణ్, కరుణాకర్, మధు, శెట్టి సాయి, కృష్ణ, మనోజ్, సాయి కిరణ్, ఆదిత్య, నిఖిల్, అఖిల్, అవినాష్, శ్యామల శివకుమార్, బంటి, రోహిత్, శ్రీనాథ్, శ్రీకాంత్, ఆమంచ బ్రహ్మ సాయి, కందకట్ల రోహిత్, సంతోష్, దీపక్, పులి శివకుమార్, ఆశిష్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని సేవలో యువత ఘనంగా గణేష్ వేడుకలు

**బిఆర్ఎస్ యువ నాయకులు**

**తీగుళ్ళ కిషోర్ గౌడ్.**



**నేటి వారధి ప్రతినిధి సెప్టెంబర్ 25**
గణేష్ నవరాత్రుల ఉత్సవాలు పురస్కరించుకొని బౌద్ధనగర్ డివిజన్ మారుతి యూత్ అసోసియేషన్ ఆర్గనైజర్ కర్నాటి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుని పూజ కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ యువ నాయకులు తీగుళ్ళ కిషోర్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తీగుళ్ల కిషోర్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికి ఆ యొక్క గణనాధుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ మంద జగన్, చింతకింది మల్లేష్, కొండా కిషోర్ గౌడ్, ఒగ్గు శ్రీధర్,తిరుమల రవి, తిరుమల సంతోష్, దిండిగల్ శ్రీకాంత్, తౌటం సతీష్, చింతకింది సాయి కిరణ్ కరుణాకర్,మధు, శెట్టి సాయి, కృష్ణ, మనోజ్, సాయి కిరణ్, ఆదిత్య, నిఖిల్, అఖిల్, అవినాష్, శ్యామలశివకుమార్, బంటి, రోహిత్, శ్రీనాథ్, శ్రీకాంత్, ఆమంచ బ్రహ్మ సాయి, కందకట్ల రోహిత్, సంతోష్, దీపక్, పులి శివకుమార్,

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు


**మండల కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ గండు వెంకటేష్**



**నేటి వారధి ప్రతినిధి సెప్టెంబర్ 25**
ప్రజా సేవే లక్ష్యంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పరిగి మండల కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ గండు వెంకటేష్ అన్నారు.పరిగి మండలం రాపోల్ గ్రామంలో పెన్షన్ దరఖాస్తుల వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు.పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారుల ఫారాలను పరిశీలించి అవసరమైన వివరాలను ధృవీకరించడం జరిగింది.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా కృషి చేస్తామని గ్రామ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ మండల జాయింట్ సెక్రెటరీ గండు వెంకటేష్ తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని వారు అన్నారు.ప్రజాసేవే లక్ష్యంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంక్వైరీ ఆఫీసర్,ఎంఈఓ అంజయ్య,గ్రామ సెక్రెటరీ బిచ్చయ్య,కారోబార్ జంగయ్య,పెన్షన్ దరఖాస్తు దారులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## కాసాల గ్రామంలో శివాజీ యూత్ అసోసియేషన్ రూ. 83000 వేల రూపాయలకు వినాయక లడ్డు దక్కించుకున్న కుమ్మరి అక్షర సాయికుమార్






**నేటి వారధి ప్రతినిధి సెప్టెంబర్ 25**
హత్నూర మండలం కాసాల గ్రామం శివాజీ యూత్ అసోసియేషన్ నవరాత్రుల్లో పూజలు అందుకున్న వినాయకుడి లడ్డూను దక్కించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని కుమ్మరి సాయి కుమార్ అన్నారు. హత్నూర మండలం కాసాల గ్రామంలో గురువారం వినాయక నిమర్జనం వేడుకలు ఘనంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డువేలంలో తొలి లడ్డును సాయికుమార్ రూ. 83000 వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ. వినాయకుడి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. మహిళలు కోలాటం, బతుకమ్మ ఆడుతూ, భక్తులు భజనలు, భక్తి గీతాలతో ఉత్సాహంగా పాల్గొని వినాయక విగ్రహాన్ని శోభాయాత్రగా నిమర్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి వెంకటేశం, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిగికి సివిల్ కోర్టు మంజూరు:హర్షం



## వ్యక్తం చేసిన న్యాయవాదులు

**నేటి వారధి ప్రతినిధి సెప్టెంబర్ 25**
పరిగికి సివిల్ కోర్టు మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.జీవో ఎమ్మెస్ నెంబర్ 59 ద్వారా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 200 కొత్త అదనపు జూనియర్ సివిల్ జడ్జి-కమ్-అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టులకు మంజూరు ఇచ్చింది. ఇందులో భాగంగా పరిగికి కోర్టు మంజూరైంది.పరిగి బార్ అసోసియేషన్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తూ కోర్టు మంజూరుకు కృషి చేసిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నివాసానికి వెళ్లి అభినందనలు తెలిపి వారిని శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో న్యాయవాదులు బి.లింగం, ఆనంద్ గౌడ్,నరేందర్ యాదవ్,వెంకటరెడ్డి, భక్తు, యాదయ్య యాదవ్, శ్రీనివాస్ రెడ్డి,ఎం.వెంకటేష్, ఇబ్రహీం ఖాన్, గౌస్,పరిగి బార్ అసోసియేషన్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్లద్దాలు పెట్టుకొని చూస్తే అభివృద్ధి కనిపిస్తుంది

**మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్**



**నేటి వారధి ప్రతినిధి సెప్టెంబర్ 25**
పరిగి మున్సిపల్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నానని పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్ తెలిపారు.పట్టణంలో ఇప్పటికే పలు వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.వారు మాట్లాడుతూ...16వ వార్డులో జరుగుతున్న సీసీ డ్రైన్ పనుల్లో ఎటువంటి జాప్యం జరగడం లేదని తెలిపారు.పనులు కొనసాగుతున్నప్పటికీ నాయకులు ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పదేళ్ల అసమర్థ పాలన వలన పట్టణంలో అభివృద్ధి కుంటుపడిందని దాన్ని సరిదిద్దే పనిలో మేమున్నామని తెలిపారు. పనుల్లో భాగంగా రాత్రి డ్రైన్ పైన స్లాబ్ చేయడానికి బండలు దిగాయని అది తెలుసుకొని ఇలా విమర్శలు చేయడం తగదని తెలపడం జరిగింది.గతంలో గంజిరోడ్ లో వర్షాకాలం రోడ్లపైనే మురుగునీరు ప్రవహించేదని చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన వెంబడే ఈవిషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పనులు ప్రారంభించిన విషయం పట్టణ ప్రజలందరూ గమనిస్తున్నారని పేర్కొన్నారు.అందుకే గత ఎన్నికల్లో వార్డు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు.ఇప్పటికైనా ఇలాంటి తప్పుడు ప్రచారాలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని తెలిపారు.ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ హనుమంతు కమల్, పట్టణ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,కో -ఆప్షన్ సభ్యులు ఆంజనేయులు, అక్కమ్మ బాలరాజు, చంద్రయ్య,జగన్ సెట్,చిన్న నర్సింలు,రాజేందర్, లక్నాపూర్ సర్పంచ్ సందీప్ రెడ్డి,స్థానికులు పాల్గొన్నారు.

## పరిగిలో ఘనంగా పండిత్ దీన్



## దయాళ్ జయంతి వేడుకలు

**నేటి వారధి ప్రతినిధి సెప్టెంబర్ 25**
అంత్యోదయ ఆశయంతో దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు, ఏకాత్మ మానవతావాద ప్రతిపాదకులు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను పరిగి పట్టణంలో బీజేపీ శ్రేనుల ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.
స్థానిక బాలాజీ నగర్,కొడంగల్ చౌరస్తా వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి పరిగి పట్టణ బీజేపీ కుటుంబ సభ్యులు,నాయకులు పెద్దఎత్తున తరలివచ్చారు.ఈ సందర్భంగా పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భాగంగా వక్తలు మాట్లాడుతూ...దీన్ దయాళ్ ఉపాధ్యాయ చూపిన అంత్యోదయ కడపటి వ్యక్తికి కూడా అభివృద్ధి ఫలాలు అందడం సిద్ధాంతం దేశ అభివృద్ధికి ఎంతో మార్గదర్శకమని కొనియాడారు.ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, పదాధికారులు, బూత్ అధ్యక్షులు,శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లు,వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిగిలో ఘనంగా నిమజ్జన మహోత్సవం




**ముఖ్యఅతిథిగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**

**నేటి వారధి ప్రతినిధి సెప్టెంబర్ 25**
పరిగి పట్టణంలోని ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన మహోత్సవ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వినాయక మండపాల నిర్వాహకులు భక్తులతో కలిసి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన నిమజ్జన మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వినాయక మండపాల నిర్వాహకులు, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్,పిఎసిఎస్ చైర్మన్ పార్థసారధి పంతులు,పట్టణ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,మండల అధ్యక్షులు వెంకట రాములు, కొమిరే. రామచంద్రయ్య,ఆనం. ఆంజనేయులు,వెంకటేష్ కొడంగల్ ఆనంద్, రాధాకృష్ణారెడ్డి, ఎస్పీ బాబయ్య తదితరులు

NETI VARADHI Publisher, Editor and Owned by AKKI VENKATESWARLU, D. NO. 6-8, MANGALGUDEM, THERTHALA, KHAMMAM, TELANGANA - 507003. PRGI Reg No - TGTEL/26/A4343 .. Cell No - 9502189319 ..... Printed By AK PUBLICATIONS, D. NO. 5-74A, GANGIREDDY PALEM, BELLAMKONDA, GUNTUR, ANDHRA PRADESH - 522411.